TIMES OF VARTHA (04-03-24)R_times of varha main (13-2).qxd 3/4/2024 6:34 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 04 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 238 | పేజీలు 08 | వెల : 6/-

## 11 నుంచి ఇందిరమ్మ ఇళ్లు..

- హామీ ప్రకారం గ్యారంటీల అమలు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- అలాంటి పార్టీ నాయకులు మాపై విమర్శలు చేయడం విడ్డూరం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వ గృహజ్యోతి పథకం ఫేమస్ అని, కేసీఆర్ ప్రభుత్వ 24 గంటల కరెంట్ మొత్తం బోగస్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన నల్లగొండలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మంత్రి మాట్లాడారు. ఇ చ్చిన హామీ ప్రకారం 90 రోజుల్లోపే నాలుగు గ్యారంటీలను అమలు చేసి చూపిస్తున్నామన్నారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని ధ్వజమెత్తారు. పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు కూడా ఇవ్వని బీఆర్ఎస్.. నేతలు నేడు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉ ందన్నారు. 25 వేల మంది నిరుద్యోగులకు ఇప్పటికే ఉద్యోగాలు ఇచ్చామని, డీఎస్సీ, గ్రూప్–1 నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. రాబోయే రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేసి నల్లగొండ జిల్లాకు తాగు, సాగు నీటి కష్టాలు లేకుండా చేస్తామన్నారు.

### 11 నుంచి ఇందిరమ్మ ఇళ్లు..

ఈనెల 11 నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. సొంత స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు ఇస్తామని.. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే మామిల్లగూడెంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందని తెలిపారు. రూ. వేల కోట్ల బకాయిలు ఉన్నప్పటికీ 1వ తేదీనే ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని తెలిపారు.

బైక్ నడిపిన మంత్రి కోమటిరెడ్డి..

నల్లగొండలో ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్వయంగా బైక్ నడిపి హల్‌చల్ చేశారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని బైక్‌పై ఎక్కించుకుని పట్టణంలోని పలు వార్డుల్లో తిరిగారు. హైదర్‌ఖాన్‌గూడ అర్బన్ హెల్త్ సెంటర్‌లో కలెక్టర్ హరిచందనతో కలసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన తిప్పర్తి మండలం మర్రిగూడ, కనగల్ మండలాల్లోని పలువురు గృహజ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బిల్లుల గురించి అడిగి తెలుసుకున్నారు.

### కేటీఆర్ బచ్చా.. ఆయనతో పోటీ ఏంటి!

'కేటీఆర్ ఒక బచ్చా.. ఆయన తండ్రి

మిగతా 8లో..

## పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి మధ్యే పోటీ

- కారు, కమలం మధ్యే సమరం
- 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ
- అతికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది
- ప్రాజెక్టుల్లో సమస్యలు రావడం సహజం, మధ్యమానేరులో సమస్యలు వస్తే వెంటనే మరమ్మత్తులు చేశాం
- బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన పోటీ బిఆర్ఎస్,బిజెపి మధ్యనేనని బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఈ నెల 12న కరీంనగర్‌లో బిఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో సభకు ఏర్పాట్లు చేయాలన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం కరీంనగర్, పెద్దపల్లి నియోజకవర్గాల నేతలతో కెసిఆర్ సమావేశమయ్యారు. ఈ భేటీలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, సీనియర్ నేతలు హరీశ్ రావు, వినోద్ కుమార్, గంగుల కమలాకర్, సంతోశ్ కుమార్, కొప్పుల ఈశ్వర్, బాల్కసుమన్ తదితరు లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ముఖ్య నేతలు హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీ కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో చర్చించారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిత్వా లపైనా అధినేత కెసిఆర్ పార్టీ నేతల అభిప్రాయాలను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో పార్టీ సమావేశాలు పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు కెసిఆర్ సూచించారు. కరీంనగర్ నుంచి మాజీ ఎంపి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లు దాదాపు ఖరారైనట్లు సమాచారం. సోమవారం బిఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

**బిఆర్ఎస్‌తోనే మేలు జరుగుతుందనే చర్చ మొదలైంది**

కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ గెలువబోతోందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సెంటిమెంట్‌గా వస్తున్న ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో సభకు ఏర్పాట్లు చేయాలని కెసిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. అతికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని

మిగతా 8లో..

## నేడు రాష్ట్రానికి మోడీ



### రూ.15,718 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### పార్టీ ఏర్పాటు చేసే బహిరంగ సభలో కేంద్ర పథకాలు ప్రజలకు వివరణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల పాటు పర్యటించ నున్నారు. ఆదివారం ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనకు సంబంధిం చి వివరాలను రాష్ట్ర బిజెపి విడుదల చేసింది. సోమవారం ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు ఆదిలాబాద్‌లో పలు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ లకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం 11.15 గంటల నుండి 12 గంటల వరకు భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం తమిళనాడుకు వెళ్లి తిరిగి రాత్రికి హైదరాబాద్ చేరుకుని రాజ్ భవన్ లో బస చేస్తారు. మంగళవారం 5 వ తేదీన సంగారెడ్డిలో ప్రధాని మోడీ పర్యటిస్తారు. ఉదయం 10 గంటలకు రాజ్ భవన్ నుండి బయలు దేరి 10.45 నుండి 11.15 గంటల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారు. అనంతరం 11.30 గంటల నుండి 12.15 వరకు బిజెపి నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగి స్తారు. తెలంగాణ పర్యటన ముగిసిన తరువాత ఒడిషాకు మోడీ వెళ్లనున్నారు. రెండు పర్యటనలో ప్రధాని మోడీ రూ. 15,718 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయనున్నారని, అందులో ఆదిలాబాద్‌లో రూ. 6,697 కోట్లు, సంగారెడ్డిలో రూ. 9,021 కోట్లు ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. బేగంపేట లో సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు. లింగంపల్లి నుండి ఘట్కేసర్ వరకు ఎంఎంటీఎస్ రైల్‌ను కూడా ప్రధాని మంగళవారం ప్రారంభిస్తారు. వీటితో పాటు ఎన్టీపీసీని ప్రారంభిస్తారని బిజెపి నేతలు వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల శంఖరావం తెలంగాణ నుంచే ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తున్నట్లు, ఈసారి జరిగే ఎన్నికల్లో డబుల్ డిజిట్ సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఇండియా కూటమి ఎన్నికల శంఖారావం

**పాట్నా :** ప్రతిపక్ష కూటమి 'ఇండియా' రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం దాదాపుగా శంఖం పూరించింది. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో సహా అగ్రశ్రేణి నేత లు బృహత్ ర్యాలీ కోసం బీహార్ రాజధాని పాట్నాలో సమీకృతం అయ్యారు. తన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'కు విరామం ఇచ్చి మధ్య ప్రదేశ్ నుంచి ప్రత్యేకం గా వచ్చిన రాహుల్ గాంధీ పావు గంట సేపు మాట్లాడి, మైకును ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు అందజేసి, తన యాత్ర కొనసాగింపునకు తిరిగి వెళ్లారు. కాంగ్రె స్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన సంక్షిప్త ప్రసంగంలో కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం'కేవ లం ఇద్దరు ముగ్గురు సూపర్ ధనికుల కోసం పని చేస్తూ, జనాభాలో 73 శాతం ఉన్న దళితులు, వెనుకబడిన తరగతులను నిర్లక్షం చేస్తున్నది' అని రాహుల్ విమర్శించా రు. ఇటీవల ఒక కూటమి నుంచి మరొక కూటమికి ఫిరాయించిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఖర్గే తన ప్రసంగంలో దుయ్యబట్టారు. ఖర్గే ప్రసంగం




అనంతరం ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ 'జన్‌విశ్వాస్ మహా ర్యాలీ'కి ముగింపు పలికారు. ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉన్న 17 నెలల కాలంలో భారీ ఎత్తున ఉద్యోగాలు సృష్టించినందుకు లాలూ కుమారుడు తేజస్వి యాదవ్‌ను ఖర్గే ప్రశంసిస్తూ, 'మీ చాచా (నితీశ్‌ను ఉద్దేశించి) ఫిరాయించారు. ఆయన మళ్లీ అలా చేయవచ్చు. కానీ ఆయనను ఇక మీదట ఆమోదించవద్దు' అని అన్నారు. జెడి (యు) సారథిగా ఉన్న నితీశ్ కుమార్ 2022లో బిజెపితో తెగతెంపులు చేసుకుని ఆర్‌జెడి, కాంగ్రెస్, లెఫ్ట్ కూటమితో పొత్తు పెట్టుకున్న సంగతి విదితమే. ఇండి యా కూటమి ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించా రు కూడా. అయితే, ఎన్‌డిఎలో తిరిగి చేరిన తరువాత ఆయన ప్రతిపక్ష కూటమిలో వ్యవహారాల పట్ల తాను ఆనందంగా లేనని, ఆ కూటమి పేరు కూడా తనకు అంగీకార యోగ్యం కాదని నితీశ్ చెప్పారు. కాగా, బీహార్ సిఎం నితీశ్‌పై మరింత పరుష విమర్శలు ఆయన బద్ధ శత్రువు లాలూ నోటి నుంచి వచ్చాయి. 'రానున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండండి. తే

మిగతా 8లో..

## దళితుల సీలింగ్ పట్టా భూముల్లో ఆలయ నిర్మాణమా?

- స్వర్ణగిరి వెంకటేశ్వర దేవాలయం మానేపల్లి హిల్స్ పగిడిపల్లి గ్రామ ప్రభుత్వ సీలింగ్
- భూములలోనా? పట్టా భూములలోనా?
- ఈ దేవాలయ నిర్మాణానికి సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా?
- ప్రభుత్వం దళితులకు మంజూరు చేసిన సీలింగ్ పట్టా భూములలోనేనా,రైతుల పట్టా భూములలోనా?
- రిలీజియస్ ఎండోమెంట్ బోర్డ్ అనుమతి ఉన్నదా?

4లో..





## భువనగిరి పార్లమెంట్‌కు త్రిముఖ పోటీ..

- బీసీ అస్త్రం ప్రయోగించిన భారతీయ జనతా పార్టీ
- అగ్రవర్ణాల అభ్యర్థి పేరును పరిశీలిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం
- గట్టి అభ్యర్థి కోసం అన్వేషిస్తున్న బీఆర్ఎస్



7లో..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





TIMES OF VARTHA (04-03-24)R_times of varha main (13-2).qxd 3/4/2024 6:34 AM Page 2



## ఘనంగా త్రిమూర్తి శివ జయంతి వేడుకలు



**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:**

త్రిమూర్తి శివ జయంతి(88) జయంతి వేడుకలను ప్రజాపిత బ్రహ్మ కుమారిల ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా హనుమకొండ కాకాజి కాలనీ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు 200 మంది బ్రహ్మకుమారులు పాల్గొని, శాంతియాత్రను నిర్వహించారు. ఈ యాత్రలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో నిత్య దినచర్యగా మెడిటేషన్ ఆచరించవలసిందిగా కోరారు. ప్రతిఫలంగా అందరూ మానసిక ప్రశాంతతను పొందవచ్చని అన్నారు. హనుమకొండ సెంటర్ నిర్వాహకురాలు విమలక్కయ్య మాట్లాడుతూ... శివుని యొక్క సందేశం అందరికీ అందించారు. ఈ శివరాత్రికి మా బ్రహ్మకుమారిస్ ద్వారా జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అందరూ పాల్గొని, బాబా ఆశీస్సులు పొందాలని కోరారు. అనంతరం హనుమకొండ సెంటర్ కాకాజి కాలనీలో శివరాత్రి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ వారం రోజులు శివరాత్రి ప్రోగ్రాంలో మీరందరూ పాల్గొని, శివరాత్రి పర్వదినం సందేశాలను, లాభాలను పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో 200 మంది యోగ సభ్యులు బ్రహ్మకుమారి సత్యనారాయణ, బ్రహ్మకుమారి చారి, బ్రహ్మకుమారి సునీత, బ్రహ్మకుమారి వేల్పుల రమేష్, వేల్పుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ రంగంలో దూసుకుపోతున్న శిల్పి ప్రాపర్టీస్

**కస్టమర్ల సహకారంతోనే మూడో వెంచర్ ప్రారంభం.సీఎండి పుప్పాల సురేష్ నాయుడు**





**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

భూమిపై పెట్టుబడి పెట్టి నష్టపోయిన వ్యక్తి అంటూ ప్రపంచంలో ఎవరూ ఉండరని, భూమి కొనుగోలు చేసిన అనతి కాలంలోనే రెట్టింపు లాభాలు పొందిన సంఘటనలను మనం నిత్యం చూస్తూనే ఉన్నామని శిల్పి ప్రాపర్టీస్ అద్విక ఎలైట్ సి ఎం డి పుప్పాల సురేష్ నాయుడు అన్నారు. ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ నుండి కేవలం 25 కిలోమీటర్ల సమీపంలోని విజయవాడ జాతీయ రహదారి కొయ్యలగూడెం వద్ద సుమారు 6 ఎకరాల విస్తీర్ణం కలిగిన శిల్పి ప్రాపర్టీస్ అద్విక ఎలైట్ వెంచర్ ను ఆదివారం సి.ఎం.డి పుప్పాల సురేష్ నాయుడు, పుప్పాల స్వప్న,శిల్పి ప్రాపర్టీ సంస్థ డైరెక్టర్ మారుపాక యాకన్న తో కలసి వెంచర్ లొ ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన గావించి నూతన వెంచర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పుప్పాల సురేష్ నాయుడు మాట్లాడుతూ నమ్మకమే పెట్టుబడిగా పెట్టుబడి పెట్టి ప్లాట్లు కొనుగోలు చేసిన మా కస్టమర్లకు అతి తక్కువ వ్యవధిలోనే అధిక లాభాలు వచ్చే విధంగా తక్కువ వ్యవధిలోనే భూముల విలువలు పెరిగే స్థలాలను గుర్తించి వెంచర్ చేసి ప్రతి కస్టమర్ కు అందుబాటు ధరలో ఉండే విధంగా ప్లాట్లు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కస్టమర్లు నమ్మకంతో వచ్చి తమ వెంచర్లో గల ప్లాట్లను సందర్శించి ఎలాంటి సందేహం లేకుండా కొనుగోలు చేయవచ్చునని అందుకు తమది బాధ్యత అన్నారు. ఇటీవల తమ సంస్థ రెండు వెంచర్లు ప్రారంభించి తక్కువ వ్యవధిలో విజయవంతంగా కస్టమర్లకు విక్రయించి వారి ఆదరాభిమానాలు చూరగొందన్నారు. ఇప్పుడు ముచ్చటగా మూడో వెంచర్ ప్రారంభిస్తున్నామన్నారు. ప్లాటు కొనుగోలుకు పూర్తి డబ్బులు చెల్లించలేని కస్టమర్ల కోసం ముందుగా కొంచెం డబ్బు చెల్లించి మిగతా డబ్బు ఈఎంఐ పద్ధతిలో చెల్లించే వెసులుబాటు కల్పించామన్నారు. తమ సంస్థలో ప్లాట్లు కొనుగోలు చేసిన కస్టమర్లు పూర్తి సంతృప్తితో ఉన్నారన్నారు.నూతన వెంచర్ ప్రారంభోత్సవం సందర్భంగా మొదట ప్లాట్లు కొనుగోలు చేసిన కస్టమర్లకు రాయితీ కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో శిల్పి ప్రాపర్టీ అద్విక ఎలైట్ సంస్థ డైరెక్టర్ మారుపాక యాకన్న ప్రజాపతి, బీసం సైదులు యాదవ్, బిల్లా శ్రీరాములు, సుబ్రహ్మణ్యం శర్మ,చీఫ్ అడ్వైజర్ వేముల రమేష్,వేముల కృష్ణ గౌడ్,చల్లా సతీష్, ప్రజాపతి, సోషల్ మీడియా అడ్వైజర్ బెట్టెం మహేష్ వర్మ, అసోసియేటెడ్ మిత్రులు,కస్టమర్లు, మార్కెటింగ్ బృందం సభ్యులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

పోలియో మహమ్మారి నుండి తమ పిల్లలను రక్షించుకునేందుకు ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన ప్రతి పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ అన్నారు.ఆదివారం పోలియో దినం సందర్భంగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కల మందు స్వయంగా వేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పద్ధతి లక్ష్మణ్ మాట్లాడుతూ పోలియో భూతాన్ని దేశం నుండి తరిమికొట్టేందుకు ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రభుత్వం చిన్నారులను పోలియోనుండి రక్షించేందుకు పోలియో దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**



పేదల బతుకులు మారాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో భాగంగా కొన్ని పథకాలు ఇప్పటికే అమలు చేయగా శనివారం రోజు ఎల్లారెడ్డి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మదన్ మోహన్ అధికారికంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రవేశపెట్టినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పథకాల వల్ల బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని బడుగు బలహీన వర్గాల ప్రజల బతుకులు మారాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే సాధ్యమని దీనికి అనుగుణంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ గడిచిన 74 రోజుల్లో 148 కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి బడ్జెట్ తెచ్చినందుకు ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. నాన్ లోకల్ నాయకుడు అని మొరిగిన వాళ్లు సిగ్గుపడి తలదించుకునే విధంగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని గ్రామాలు తిరుగుతూ ఎంతో మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇప్పించడం జరిగిందని అన్నారు. ఎంపీ ఎలక్షన్ కోడ్ త్వరలోనే అందుబాటులోకి వస్తుందని అన్ని మండలాలు తిరుగుతూ కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తూ ప్రజల గుండెల్లో ఆపద్బాంధవుడు అయిర న్నారు. నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వీలైనంత తొందరగా మంజూరు చేపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చదువుకున్న విద్యార్థులకు గొర్రెలు ఇస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిపాటి కాలంలోనే చదువుకున్న యువకులకు ఉద్యోగాలు ఇస్తూ డీఎస్సీ నోటిఫికేషన్ కూడా రిలీజ్ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇది కదా ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీ చెప్పేదే చేస్తది చేసేదే చెబుతారని రాష్ట్ర అభివృద్ధి దేశ అభివృద్ధి కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రానున్న ఎంపీ ఎలక్షన్లో కూడా ముఖ్యమంత్రి శాసనసభ్యులు ఆదేశాల మేరకు తప్పకుండా గెలిపించుకుని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు.

## బాన్సువాడ మండలంలో 95 శాతం పల్స్ పోలియో నమోదు : డాక్టర్ శిరీష

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 0 నుంచి ఐదు సంవత్సరాల చిన్నారులందరికీ 95% పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు హనుమాజీ పేట్ పిహెచ్సి వైద్యురాలు శిరీష తెలిపారు. హనుమాజీపేట్ పీఎస్సీ కేంద్రంలో పల్స్ పోలియోను ప్రారంభించి ఆమె మాట్లాడారు. ఇంకా ఎవరైనా చిన్నారులు మిగిలితే సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని వైద్యశాఖ అధికారులు వివరించారు. బాన్సువాడ పట్టణంలోని మత శిశు ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస ప్రసాద్ నాయకులు అంజిరెడ్డి మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ మహ్మదేజాస్ వైద్యులు, సిబ్బంది, ఫార్మసిస్టు రమేష్ బాబు, హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ మంజుల, సిబ్బంది సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.



## వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో గల హరిహర దేవాలయ 65వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చారు. ఆలయంలో జరిగిన శివపార్వతుల కళ్యాణాన్ని కనులారా తిలకించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లాడి సుదర్శన్, పబ్బ వెంకటేశం, బుషిని శేఖర్, పబ్బ కాశీనాథం, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## బోర్లంలో అంబేద్కర్ యువజన సంఘం సమావేశం..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు ఎన్. సాయిలుఆధ్వర్యంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత పెద్దలు, కార్యవర్గ సభ్యుల సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది, జయంతి నీ ప్రతి సంవత్సరం లాగ ఘనంగా నిర్వహించాలనిసమావేశానికి వచ్చిన వారు కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు,మన్నె చిన్న సాయిలు, బేగరి డాక్టర్ సాయిలు,మన్నె రమేష్, బేగరి వెంకట రత్నం, పూజం జీవన్, మన్నె నాగభూషణం,జోగోళ్ళ మోహన్,ఐకేపీ సాయిలు,మన్నె విట్టల్, కమ్మరి అంజయ్య, నల్లోళ్ల భాస్కర్,దొంతుల వినయ్, కార్యవర్గ సభ్యులుదొంతుల రాజ్ కుమార్ బేగరి కార్తీక్ నింగమొల్ల గంగారాం, గడ్డి మహేష్ జోగోళ్ళ హన్మాండ్లు,జె శివరాం (చెర్రీ ), తదితరులు, పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన ఎంపీపీ

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామంలో చిన్నారులకు ఎంపీపీ గాల్ రెడ్డి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో రహిత దేశం కోసం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ రెండు చుక్కల మందు వేయించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో గ్రామ ఏఎన్ఎం. హేమలత అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో బాలుడి మృతి

విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం ఛత్రినాక పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం ఉ త్తర్‌ప్రదేశ్ ఖాన్‌పూర్‌కు చెందిన మీనాక్షిదేవీ, జయరామ్‌లు దంపతులు కా గా జయరామ్ మోచీ పనిచేస్తుంటాడు. బతుకుదెరువు కోసం హైదరాబాద్ పాతబస్తీకి వచ్చి భయ్యాలాల్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. చిన్న కుమారుడు నక్స్ కుమార్ ఈదిబజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఉదయం ఏడు గంటల ప్రాంతంలో మంచినీరు (నల్లా) పట్టడానికి చిన్న కుమారుడు నక్స్ కుమార్ (10)ని తల్లి మోటర్ స్విచ్ వేయమని చెప్పింది.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**





నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరమని పెద్ద మల్లారెడ్డి గ్రామ ఎంపీటీసీ సభ్యులు కోడూరు సాయ గౌడ్ అన్నారు. గ్రామంలో పల్స్ పోలియో చుక్కలును చిన్నారులకు వేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ రెండు చుక్కలు ముందు వేయించాలని ఆయన సూచించారు. పోలియో రహిత దేశం తీర్చిదిద్దినందుకు ప్రభు త్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు సత్తూరి రాజ లింగం, గ్రామం ఏఎన్ఎం సుజాత, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
04-03-2024
3

# ఆత్మీయ పలకరింపులతో వికసించిన స్నేహం

### విహారయాత్రకు వెళ్ళిన 96-97 పూర్వ విద్యార్థులు





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం అందరూ కలిసి ఆత్మీయ పలకరింపులతో రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు పర్యాటక కేంద్రాలకు విహార యాత్రకు వెళ్ళారు. ఈ సందర్భంగా వారు చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అలాగే వారు చదువుకున్న పాఠశాలకు ఎంత చేసిన తక్కువే కానీ, చిన్న సహాయంగా ప్రతి సంవత్సరం 10వ తరగతి పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందరూ కలిసి అందిస్తామని సమిష్టి నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఈ బృందం నుండి తక్కళ్లపెల్లి వెంకటేశం (వ్యాయమా ఉపాధ్యాయుడు), బీరవెల్లి మమత ఇద్దరూ కలిసి ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి (2024) చదివి టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ (రూ. 3వేలు), ద్వితీయ (రూ. 2వేలు) ప్రోత్సాహక బహుమతులను అందిస్తామని తెలిపారు. ఈ నిర్ణయాలను ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ విహార యాత్రలో అనిల్, వేణు, వెంకన్న, భాస్కర్, రాము, కిరణ్, ఆఫీజ్, రవీందర్, శ్రీధర్, ప్రసాద్, సుధాకర్, కుమార్, మహేష్, నాగరాజు, రమాదేవి, కళ్యాణి, శారద, సంధ్య, సుమలత, సరిత, మమత, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా బరిలో ట్రంప్ కార్డు



అమెరికా అధ్యక్ష బరిలో ఇక ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ తరపున తిరుగులేని ప్రెసిడెంట్ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ దాదాపుగా ఖరారయినట్లే. మరో 3 రాష్ట్రాలలో జరిగిన పార్టీ అభ్యర్థి ఎంపిక పోటీలో ట్రంప్ విజయం సాధించారు. మిస్సోరి, మిచిగాన్, ఇడాహో రాష్ట్రాలలో విజయం ఆయన అభ్యర్థిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసింది. పార్టీలో అభ్యర్థిని ఎంచుకునేందుకు బలపరీక్షకు అంతర్గత పోటీ జరుగుతుంది. ఈ ప్రక్రియలో ఏకకాలంలో మూడు రాష్ట్రాలలో ట్రంప్ విజయం కీలకంగా మారింది. ఇక వచ్చే మంగళవారం ఈ ప్రక్రియలో ఈ పోటీ క్రమంలో పార్టీకి సూపర్ ట్యూస్‌డే కానుంది. అప్పుడు ఏకంగా 15 రాష్ట్రాలు తమ అభ్యర్థి ఎవరనేది తేల్చుకుంటారు. దీనితో అభ్యర్థి ఎవరనేది తేలిపోతుంది, వచ్చే వారం రిపబ్లికన్లకు, డెమోక్రట్లకు అత్యంత కీలక వారం అయింది. ఇప్పటికే పలు రాష్ట్రాలలో ట్రంప్ తమ ఆధిక్యతను చాటుకుంటూ వచ్చారు. ఇప్పటి పరిణామాల నడుమ ట్రంప్ వచ్చే వారం కూడా ఈ బరిలో సునాయాసంగా గెలుస్తారని ప్రెసిడెంట్ ఎలక్షన్స్ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పలు ప్రాంతాలలో ట్రంప్ తమ సమీప ప్రత్యర్థి నిక్కి హేలీని తోసిరాజంటూ ముందుకు కదులుతున్నారు. మిచిగాన్ పోటీలో ట్రంప్ మొత్తం 39 డెలిగేట్ ఓట్లు రాబట్టుకున్నారు. ఇడాహో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. ప్రఖ్యాత అమెరికా మీడియా సంస్థలన్ని కూడా ట్రంప్ స్పీడు ముందు ప్రత్యర్థులు నిలవలేకపోతున్నారని పేర్కొంటున్నాయి.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

### గోపులారం మాజీ సర్పంచ్ పాడవు శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో వ్యాధి బారిన పడరని శంకర్‌పల్లి మండల గోపులారం గ్రామ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మాజీ సర్పంచ్ పిల్లలకు పోలియో చుక్క మందు వేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు జ్వరం, జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా కూడా వారికి చుక్కల మందు వేయించాలని సూచించారు. నాయకులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, ఆశ వర్కర్ సువర్ణ, అంగన్వాడి టీచర్ సద్గుణ పాల్గొన్నారు.

### శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో:

5 సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించండి. పోలియో పై విజయం సాధించండని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బస్టాండ్ లో కమిషనర్ పోలియో చుక్కల మందు పిల్లలకు వేశారు. ఒకటవ వార్డు సింగపురం టవర్ లో



కౌన్సిలర్ సంతోష్ రాథోడ్ పిల్లలకు చుక్కల మందు వేశారు. మోకిలా గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి, ఎండిఓ వెంకయ్య గౌడ్ పిల్లలకు పోలియో చుక్కల మందు వేశారు. వారు మాట్లాడుతూ బిడ్డ అంగ వైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు అని పోలియో రహిత సమాజాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అంజన్ కుమార్, శానిటేషన్ ఇన్స్ స్పెక్టర్ అశోక్, వార్డు ఆఫీసర్లు జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు.

## పల్స్ పోలియో మహోత్సవంలో భాగస్వాములైన కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో పల్స్ పోలియో మహోత్సవంలో భాగస్వాములైన కాంగ్రెస్ నాయకులు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలి అని సూచించారు. పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, ఎంపీపీమెక లక్ష్మీ వీర్రాజు, సొసైటీ ఛైర్మన్ దశరథ్ , టౌన్ ప్రెసిడెంట్ మొయిన్ , ప్రధాన కార్యదర్శి హర్ష , కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, తదితరులు, పాల్గొన్నరు.

## పోలియో చుక్కలను ప్రారంభించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సు వాడ



బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రి ఎంసి హెచ్ లో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ పోచారం శ్రీనివాస రెడ్డి . ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలనువేయించాలి. పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి. అందరికీ అందుబాటులో ఉండే విదంగా పోలియో చుక్కల సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదవకాశాన్ని పుట్టిన మొదలు ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ రూరల్ సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రూరల్ సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్ ని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు గత కొద్ది రోజుల క్రితం రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన స్నేహ శీలి, మృదు స్వభావి, దయ గునుడు,నిస్వార్ధపరుడు,నాకు సోదర సమానులు, మా ఫ్యామిలీ ఫ్రెండ్, సీఐ సత్యనారాయణ బాన్సువాడ రూరల్ సిఐ గా రావడం మాకు చాలా సంతోషంగా ఉంది. బాన్సువాడ రూరల్ ప్రజలకు మీ సేవలు అందించడం బాన్సువాడ ప్రజల అదృష్టంగా భావిస్తున్నాం, గతంలో మీరుగాంధారి ఎస్సైగా,నర్సాపూర్ ఎస్సైగా,సిద్దిపేట్ కమిషనరేట్ లో సిఐగా,మీరు నాకు చేసిన సేవలు నేను ఎప్పటికీ మర్చిపోలేను చాలా కాలం తర్వాత కలిసిన సీఐ ని మా ఇంటికి సాధారణంగా ఆహ్వానించినప్పుడు నువ్వు పిలువు నేను వస్తాలి అని ఆప్యాయంగా చెప్పడంతో నా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోల దేవేందర్ రెడ్డి, బోర్లం జామా మజీద్ సదర్ అర్షద్ ఖాన్, సెక్రెటరీ సయ్యద్ మంజూరు, ఎక్స్ సదర్ సయ్యద్ అహ్మద్, తదితరులు, పాల్గొన్నారు.

## అన్నారంలో నిరుపేద వధువుకు పుస్తె మట్టలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ ముత్యాల నరసింహారెడ్డి సాయంతో వారి ఆదేశాల మేరకు అన్నారంలో ఆదివారం లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద ఆడబిడ్డ దాసరి స్రవంతి లాస్యను మరాఠి రాజశేఖర్ తో వివాహం జరిగుతుండటంతో వదువు నిరుపేద కావడంతో పుస్తెమట్టలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏవి రాంరెడ్డి, కలిమిల రాజిరెడ్డి, బి. సురేందర్ రెడ్డి, పి.సంతోష్ రెడ్డి, నవీన్ రెడ్డి, ధర్మాజీ కిషన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టలు ఇచ్చినటువంటి ట్రస్ట్ ఛైర్మన్ ముత్యాల నరసింహారెడ్డి గారికి లింగాపూర్ గ్రామస్తులు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

## ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి నానా తంటాలు పడాల్సిన రోజుల్లో అలాంటిది రామారెడ్డి మండలం రెడ్డి పేట గ్రామానికి చెందిన కొత్తింటి రాజేందర్ గౌడ్ అనే యువకుడు ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరితో శభాష్ అనిపించుకున్నాడు. ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ (తెలుగు), టీజీటీ రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యాడు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని లక్ష్యసాధన కోసం కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపనతో జీవిత లక్ష్యంగా పెట్టుకున్నాడు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి అన్న చూపిన మార్గ నిర్దేశికతలో కృషిచేసి ఏక కాలంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందుకు సంతోషంగా ఉందన్నాడు. స్వర్గస్తులైన వారి తండ్రి కోరిక మేరకు లక్ష్యాన్ని సాధించినందుకు కృషికి తగ్గ ఫలితం దక్కినందుకు వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు



## ఇబ్రహీంపెట్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ కళావతి హొన్మండ్లు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర ప్రభుత్వం ,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశానుసారం మార్చ్ 3 ఆదివారం రోజున పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంబధిత అదికారుల అధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యులు కళావతి హొన్మండ్లు చిన్నారికి రెండు చుక్కలు వేసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి, గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శాబొద్దిన్,అంగన్వాడీ కార్యకర్తలు శివగంగ,సరిత, పంచయతి కరోబారి చాంద్ పాషా ,అషా కార్యకర్తలు సవిత,సావిత్రి లు, పాల్గొన్నారు.

## వర్ని మండలంలో గృహ జ్యోతి పథకంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని సత్యనారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలో గృహలక్ష్మి పథకం 6 గ్యారంటీలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్న మండల ప్రెసిడెంట్ సురేష్ బాబా, ఎంపీపీమెక లక్ష్మీ వీర్రాజు, సొసైటీ ఛైర్మన్ దశరథ్ , మాజీ సొసైటీ ఛైర్మన్ నేమని వీర్రాజు, టౌన్ ప్రెసిడెంట్ మొయిన్ , ప్రధాన కార్యదర్శి హర్ష , కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-03-24)R_times of varha main (13-2).qxd 3/4/2024 6:34 AM Page 4



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 04-03-2024



## బాన్సువాడ వ్యాపారవేత సిద్ధంశెట్టి రమేష్ కాశీలో అకాల మృతి...

### పుణ్యక్షేత్ర దర్శనంలో విషాదం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కాటికి కాళ్లు చాపే సమయంలో ఇంట్లో ఉండి చేసేది ఏమిటి? పిల్లలను అందర్నీ ఒక ఉన్నత స్థాయికి తీసుకు వచ్చి ఇంకా దైవదర్శనములు చేసుకుంటే మోక్షం లభిస్తుందని పుణ్యక్షేత్రాలకు బయలుదేరిన బాన్సువాడ పట్టణానికి చెందిన వ్యాపారవేత సిద్ధంశెట్టి రమేష్ ఆదివారం కాశీలో అకాల మరణం పొందారు. వారం రోజుల నుంచి కుటుంబ సభ్యులతో కలిసి సిద్ధంశెట్టి రమేష్ పుణ్యక్షేత్ర దర్శనానికి బయలుదేరారు. ఆదివారం కాశీ గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శివుని స్పర్శ దర్శనం చేసుకొని నాలుగు అడుగులు వెనుకకు వేసిన సిద్ధంశెట్టి రమేష్ అనే వ్యాపారి అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించడానికి ప్రయత్నిస్తుండగానే కాశీ శివాలయం సమీపంలో సిదం శెట్టి రమేష్ కన్నుమూచినట్లు కుటుంబ సభ్యులు బాన్సువాడకు సమాచారం అందించారు. నైమి శరణ్యంలో సత్యనారాయణ వ్రతం చేసిన సిద్ధంశెట్టి రమేష్ ఆదివారం కాశీ క్షేత్రంలో శివుని స్పర్శ దర్శనం చేసుకుని కొద్దిసేపట్లో అకాల మరణం పొందారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడం ఆ కుటుంబ సభ్యు లు జీర్ణించుకోలేక పోతున్నారు. బాన్సువాడ పట్టణంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, సహచర వ్యాపారస్తులు, తమ ప్రగాఢ సానుభూతిని, సంతపాన్ని వ్యక్తం చేశారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఏది ఏమైనాప్పటికీ పుణ్యక్షేత్ర దర్శనంలో విషాదం చోటు చేసుకోవడం మర్చిపోని విషాద బాధను మిగిలించింది.

## ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రివర్యులైన మల్లు భట్టి విక్రమార్క మధిర మండలంలోని అయ్యవారిగూడెం భీమవరం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంగా ఐఎన్‌టి సి హెచ్ వన్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ వేంశెట్టి కృష్ణారావు ,ట్రెజరర్ సందీప్ ఘన స్వాగతం పలికారు. కాంటాక్ట్, అవుట్సోర్సింగ్, ఉద్యోగులకు గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదనిమంత్రి వర్యులుకి వివరించడం జరిగింది.

## మండలంలో పల్స్ పోలియో విజయవంతం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని





పోలియో ప్రారంభోత్సవానికి మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఎంపీడీవో ఎంపీవో మండలంలో 45 45 టార్గెట్ ఉండగా 43 38 పిల్లలకు పోలియో చుక్కలు వేయినైనది. దీనికి గాను సిబ్బంది 131 మంది మండలంలో పాల్గొన్నారు 95.04% వచ్చినది. 4 ,5 తారీకు లో మండలంలోని గృహ సందర్శనకు ఏర్పాటు చేయనైనది మూడు రూటు సూపర్వైజర్ల గా విభజించి ఒక ట్రాన్సిట్ మరియు ఒక మొబైల్ కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది .సూపర్వైజర్లు వీరేందర్ ,కృష్ణారావు, పండరీబాయి, రేచల్ శ్రీనివాస్, వెంకటేష్, అరుణ ,సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్గా ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండలం పరిధిలోని తిమ్మినేని పాలెం గ్రామంలో ఈద్గా ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరంలో పల్స్ హాస్పిటల్ యాజమాన్యం షేక్ నిజాంఅలీ, డాక్టర్ అన్వర్, షేక్ ఏజాజ్ ఆర్థిక సహకారంతో ఈద్గా నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిమ్మినేనిపాలెం గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నాగిలికొండలో పల్స్ పోలియో కార్యక్రమం


టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగిలికొండ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నాగిలిగుండా గ్రామ మాజీ సర్పంచ్ , ఎంపీటీసీ , వార్డ్ మెంబర్ , ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# దళితుల సీలింగ్ పట్టా భూముల్లో ఆలయ నిర్మాణమా?

- స్వర్ణగిరి వెంకటేశ్వర దేవాలయం మానేపల్లి హిల్స్ పగిడిపల్లి గ్రామ ప్రభుత్వ సీలింగ్
- భూములలోనా? పట్టా భూములలోనా?
- ఈ దేవాలయ నిర్మాణానికి సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా?
- ప్రభుత్వం దళితులకు మంజూరు చేసిన సీలింగ్ పట్టా భూములలోనేనా, రైతుల పట్టా భూములలోనా?
- రిలీజియస్ ఎండోమెంట్ బోర్డ్ అనుమతి ఉన్నదా?
- దళితుల సీలింగ్ పట్టా భూములలో ఐతే దళితులకు న్యాయం చేయాల్సిందే..
- బట్టు రామచంద్రయ్య జిల్లా దళిత ఐక్యవేదిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు, రాష్ట్ర బీఎస్పీ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో ప్రముఖ మానేపల్లి వజ్రాల వ్యాపారి సుమారు 30 ఎకరాల భూములలో నిర్మించ తలపెట్టిన స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మానేపల్లి హిల్స్ ప్రభుత్వం గతంలో దళితులకు మంజూరు చేసిన సీలింగ్ పట్టా భూముల్లోనా? వివిధ రైతుల నుండి కొనుగోలు చేసిన పట్టా భూములలోనా అన్న విషయాలను వారు స్పష్టం చేయాల్సిందని యాదాద్రి భువనగిరి జిల్లా దళిత ఐక్యవేదిక, వివిధ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు, బహుజన సమాజ్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం పగిడిపల్లి గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 61 లో కలిగివున్న 18 ఎకరాల 9 గుంటల సీలింగ్ పట్టా, సర్వే నెంబర్ 62 లో కలిగి ఉన్న 22 ఎకరాల 31గంటలు, అదే విధంగా సర్వేనెంబర్ 63లో కలిగి ఉన్న 13 ఎకరాల 27 గుంటల సీలింగ్ పట్టాలతో పాటు 6 ఎకరాల 35 గుంటల్లో కలిగి ఉన్న సీలింగ్ పట్టా రైల్వే ట్రాక్ సర్కారు భూమిలో ఉంటే పేద దళిత అసైనీలకు తగు న్యాయం చేయాల్సి ఉంటుందని భట్టు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. భువనగిరి మండలం పగిడిపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఈ సీలింగ్ పట్టా భూములతో పాటు సర్వే నెంబర్ 64 లో ప్రభుత్వ భూమితో పాటు సర్వేనెంబర్ 71 లో 23 ఎకరాల 38 గుంటల సర్కార్ భూమి అదేవిధంగా సర్వేనెంబర్ 75, 76 లతో పాటు సర్వేనెంబర్ 86 లో 86 ఎకరాల 27 గుంటల భూములు, సర్వే నెంబర్ 100 లో 12 ఎకరాలు 20 గుంటల భూములు, సర్వేనెంబర్ 114 లో 2 ఎకరాల 20 గుంటల భూములు, సర్వేనెంబర్ 126 లో 27 ఎకరాల మూడు గుంట టల గుట్ట కంచె సర్కారీ భూములు కలిగి ఉన్నాయని దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య వివరించారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వజ్రాల వ్యాపారి మానేపల్లి రామారావు, మానేపల్లి మురళీకృష్ణ తోపాటు వారి కుటుంబ సభ్యులు కలిసి పగిడిపల్లి గ్రామ పరిధిలో వివిధ సర్వే నెంబర్లలో సుమారు వందల ఎకరాల్లో గతంలో పట్టా భూములను కొనుగోలు చేసి బృందావన్ డెవలపర్స్, శ్రీ వెంకటేశ్వర డెవలపర్స్, మెసేజ్ ఎంపీ డెవలపర్స్ ఎం మురళీకృష్ణ , మానేపల్లి చారిటబుల్ ట్రస్ట్, మానేపల్లి విజయలక్ష్మి, సాయి కృష్ణ ఫార్మ్స్ అను పేర్లపై పట్టేదారుల నుండి కొనుగోలు చేసి వారి వారి పేర్లపై మోటివేషన్ చేయించుకున్నట్లు రెవిన్యూ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత తొమ్మిది సంవత్సరాల క్రితం పగిడిపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో శ్రీ వెంకటేశ్వర దేవాలయాన్ని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వజ్రాల వ్యాపారి, మానేపల్లి రామారావు, మురళి కృష్ణ దంపతులు నిర్మించే తలపెట్టారు. ఈ మధ్యకాలంలో గతం నుండి అంచలంచలుగా నిర్మించిన ఈ నూతన దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట మహా కుంభాభిశేకం వేద పూజారులతో చేయడం జరుగుతుంది. చట్టపరంగా ఒక దేవాలయం నిర్మించాలంటే, నిర్మించతలపెట్టిన దేవాలయ భూములు వివాదాస్పద భూములు కాకుండా క్లియర్ టైటిల్ పట్టా భూములు కలిగి ఉండాలని చట్టాలు చెబుతున్నాయి.. అంతే కాక రిలీజియస్ ఎండోమెంట్ బోర్డ్ అనుమతులు తీసుకున్న అనంతరమే దేవాలయ నిర్మాణ పనులు చేపట్టాలి.. పగిడిపల్లి గ్రామ పరిధిలో కలిగి ఉన్న మున్సిపల్ అధికారుల అనుమతులు పొంది ఉండాలి. మున్సిపల్ చట్టాల ప్రకారం ఆలయ నిర్మాణ లేఔట్‌ను ముందస్తుగా సంబంధిత అధికారుల అనుమతులు పొంది ఉండాలి. టౌన్ ప్లానింగ్ చట్టం ప్రకారము పార్కింగ్ స్థలాలను సంబంధిత ప్రభుత్వ అధికారులకు రాతపూర్వకంగా చూపించాలి. ఆగమశాస్త్రం ప్రకారం దేవస్థాన నిర్మాణం చేసే భూముల చట్టపర డాక్యుమెంట్లను సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ట్రస్ట్ గా ఏర్పడి దేవాలయ, భవన నిర్మాణాలను చేపట్టాల్సినట్లయితే సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారము అనుమతులు పొందాల్సి ఉంటుంది అటువంటి అనుమతి పొందిన పత్రాలను లిస్ట్ ఆఫ్ డాక్యుమెంట్లను సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో సమర్పించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. అయితే ఎటువంటి అనుమతి లేకుండా దళితులకు గతంలో ప్రభుత్వాలు వారి జీవనపాధి కోసం మంజూరు చేసిన సీలింగ్ పట్టా భూముల్లో దేవాలయ నిర్మాణం చేపడితే ముందుగా దళితులకు న్యాయం చేయాలని బట్టు రామచంద్ర డిమాండ్ చేశారు. లేకపోతే పరమహంస పరివ్రాజకులు శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి దృష్టికి తీసుకెళ్లి హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అంతే గాక భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి ఈ విషయాలపై సమగ్ర విచారణ జరిపి వజ్రాల వ్యాపారి నిర్మిస్తున్న గుడి గతంలో ప్రభుత్వాలు దళితుల జీవనోపాధి కోసం పంపిణీ చేసిన సీలింగ్ పట్టా భూములు అయితే వారికి ఎమ్మెల్యే న్యాయం చేయాల్సిందేనని బట్టు రామచంద్రయ్య డిమాండ్ చేస్తున్నారు. ప్రజా సంక్షేమం కోరే ఎమ్మెల్యే పేద దళితుల వైపు ఉంటారా.. వజ్రాల వ్యాపారికి మద్దతు ఇస్తారా వేచి చూడాల్సిందేనని ఆయన తెలిపారు.

## జన్కంపేట్ గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ..

### డిఎల్పిఓ సాయిబాబా...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జన్కంపేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులను బోధన్ డిఎల్పిఓ సాయిబాబ సన్మానించారు. ఈ గ్రామంలో పారిశుధ్య సిబ్బంది ఎండను సైతం లెక్క చేయకుండా పారిశుధ్య పనులు చేస్తుండడంతో వారి సేవలకు మెచ్చిన డిఎల్పిఓ వారిని వాలువాతో సత్కరించారు. శనివారం డిఎల్పిఓ గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసమయంలో పారిశుద్య పనులు జరుగుతుండడంతో ఆయన మండల ఎంపిఓ సుబాష్ చంద్రబోస్ తో కలిసి జిపిలో పలు రికార్డ్ లను, డంపింగ్ యార్డ్, పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలంలో ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ దాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, కార్యదర్శి ప్రేమ్ దాస్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఎడపల్లి మండలంలో 93శాతం పల్స్ పోలియో పూర్తి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 93శాతం 5సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని మండల వైద్యాధికారి డా. వినీత్ తెలియజేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాల్లో ఎంపిపి శ్రీనివాస్,జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితయాదవ్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్ లతో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రారంభించారు. ఈమేరకు ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. వినీత్ ఆయా గ్రామాల్లోని పోలియో కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎడపల్లి మండలంలో29 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే మొబైల్ టీంలను ఏర్పాటు చేశామన్నారు. 5 సంవత్సరాల లోపు 3826 మంది చిన్నారులను గుర్తించడం జరిగిందని అందులో 3225 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో మండలంలో 93 శాతం పూర్తి చేయదంజరిగిందని తెలిపారు. అలాగే పల్స్ పోలియో కార్యక్రమంలో వేయించని మిగిలిన చిన్నారులకు తమ ఇళ్ల వద్దకు ఆశ కార్యకర్తలు వెళ్లి వేస్తారని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో 100శాతం పూర్తి చేస్తామన్నారు.



# సెక్స్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం బాధ్యత వహిస్తా

**జోగిని వృత్తిలో ఉన్న వారిని చిన్నచూపు చూడరాదు**

**వారిని దేవుని బిడ్డలుగా సంబోధించాలి**

**సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవంలో**

**జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో పొట్టకూటి కోసం సెక్స్ వర్కర్లుగా మారి వారు ఎదుర్కొంటున్నారు సమస్యల పట్ల స్పందించిన జిల్లా పరిషత్ చైర్మన్ గాదన్నగారి విఠల్రావు వారి సమస్యల పరిష్కారం కోసం పూర్తిస్థాయిలో బాధ్యత వహిస్తానని ఆమె ఇచ్చారు. అంతేకాకుండా పొట్టకూటి కోసం జోగిని వృత్తిని ఎంచుకున్న వారిని చిన్న చూపు చూడకూడదని, వారిని దేవుని బిడ్డలుగా ఆదరించాలని అన్నారు. ఆర్థిక స్థితిగతులు, ఇతర పరిస్థితిల కారణాలవల్ల ఈ వృత్తిని ఎంచుకోవడం జరుగుతుందని చెప్పారు. దేవుని బిడ్డలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో మహిళ అంతర్జాతీయ సెక్స్ వర్కర్ ల హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్న గారి విఠల్రావు హాజరయ్యారు. వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జోగిని వ్యవస్థ ఉండేదని, కాలక్రమేనా సెక్స్ వర్కర్లుగా పేరు మార్పిడి చేయడం జరిగిందని తెలిపారు. కానీ ఆ పదం సరైనది కాదని ఎవరు లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో కుటుంబ పోషణర్థం ఈ వృత్తిని ఎంచుకోవడం జరుగుతుందే తప్ప ఇతర కారణాలు ఉండవని వారు తెలిపారు. సమాజంలో వారికి కూడా హక్కులు న్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తమ దృష్టికి ఎలాంటి సమస్యలు తీసుకొచ్చినా తనవంతు బాధ్యతగా ఎలాంటి సహాయ సహకారాలైనా అందిస్తామని అయన హామీ ఇచ్చారు. కుటుంబ పోషణ అని కాకుండా తమ ఆరోగ్యం పట్ల కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్నేహ సొసైటీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్నేహ సొసైటీ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది సూచిస్తున్న సూచనలు తప్పక పాటించాలని సూచించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య 2006 నుంచి ఈ వృత్తిపై ఆధారపడి అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వారి కృషికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తునని చెప్పారు. వారి ఆశయ సాధనలో భాగంగా మీ తర్వాత తరం ఈ వృత్తిని ఎంచుకోకుండా మంచి విద్యావంతులుగా ఎదిగేందుకు మీ పిల్లలను సైతం బడిబాట పట్టించాలని చెప్పారు. వారి ఆశయ సాధనకు మీ వంతు సహకారం ఉండాలని తెలిపారు. సుప్రీంకోర్టు సైతం హక్కులు కల్పించిన మీరు హక్కులను సద్విని యోగం చేసుకోవాలని, అలాగే మీరు మీ ఆరోగ్యాన్ని చూసుకుంటూ మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మంచి వృత్తిలోకి అడుగు పెట్టాలని హితవు పలికారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ దేవుడి బిడ్డలుగా పేర్కొంటున్న సెక్స్ వర్కర్ల సమస్యలను వారి అభ్యున్నతి కోసం వారి తర్వాత తరం పిల్లల భవిష్యత్తు కోసం ఎప్పటికప్పుడు గౌరవ న్యాయమూర్తి, కలెక్టర్, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు. న్యాయమూర్తి ప్రతి ఒక్కరు వీరి భవిష్యత్తు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, వారికి స్నేహ సొసైటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, హెచ్ఐవి ప్రోగ్రాం డిపిఎం సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ, స్నేహ సొసైటీ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మేనేజర్ మోయిాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సాఫ్టాల్ లో రాణించిన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో రాణించి గోల్డ్ మెడల్ సాధించిన జిల్లా క్రీడాకారులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అభినందించారు. ఇటీవల బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో గల పాటలీ పుత్ర స్టేడియంలో జరిగిన 41వ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు అజ్మీర ఇందు జట్టు కెప్టెన్ (సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల ఆర్మూర్), గోక సాత్విక, గోక శ్రావిక (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్ధపల్లి), కేతావత్ సోనీ (ఏకలవ్య మోడల్ స్కూల్ ఇందల్వాయి) తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి స్వర్ణ పతకాన్ని అందుకున్న సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిని ఆయన నివాస గృహంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగా మోహన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి జిల్లాకు పేరు తీసుకురావాల న్నారు. క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గడిల శ్రీరాములు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోపూరి సంగీతరావు, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల ఆర్మూర్ ప్రిన్సిపల్ ధనవేని, సాంఘిక



సంక్షేమ పాఠశాల సుద్దపల్లి ప్రిన్సిపల్ గోదావరి, ఏకలవ్య మోడల్ ఇందల్వాయి ప్రిన్సిపల్ శ్రీనివాస్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘ బాధ్యులు సోప్పరి వినోద్, నల్లూరి లత, అల్లుళ్ల అనిల్, మౌనిక, ఆకుల సుష్మ పటేల్, సంధ్య, లక్ష్మణ్, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ లు ఈ నరేష్, వేముల మౌనిక, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**అధ్యక్ష కార్యదర్శులుగా దత్తాద్రి, హనుమాన్లు**

**నూతన కార్యవర్గానికి ధృవీకరణ పత్రాలు అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మొత్తం 21 పదవులకు గానూ ఎన్నికల ప్రకటన విడుదల చేయగా అన్ని పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పద్మశాలి సంఘం ఎన్నికల అధికారి డాక్టర్ అనుమల్ల సత్యనారాయణ చెప్పారు. నూతన కార్యవర్గానికి శనివారం జిల్లా పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలు అందజేసినట్టు ఆయన వివరించారు. నూతన అధ్యక్షుడిగా బిజ్జు దత్తాద్రి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పుల్గం హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శిగా అవదూత దశరథం, కోశాధికారిగా గుడ్ల భూమేశ్వర్ లతో పాటు ఉపాధ్యక్ష, సంయుక్త కార్యదర్శులు, ఆర్గనైజింగ్ కార్యదర్శుల పదవులకు నామినేషన్లు వేసిన వారందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన పేర్కొన్నారు. మూడు సంవత్సరాల పాటు నూతన కార్య వర్గం పదవిలో ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి మాట్లాడుతూ జిల్లాలోని పద్మశాలీలందరిని ఐక్యం చేసి వారు అన్ని రంగాల్లో అభివృద్ధి సాదించేందుకు కృషి చేస్తానని చెప్పారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు ఒక కార్యాచరణ రూపొందించి తదనుగుణంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు దీకొండ యాదగిరి, పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కౌంటర్‌ను ప్రారంభించిన ఎంపిఓ సుభాష్ చంద్రబోస్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ను ప్రారంబించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారం మండల ఎంపిఓ సుభాష్ చంద్రబోస్ ఈ కౌంటర్ ను ప్రారంబించారు. మండలంలో ప్రజాపాలన దరకాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగించ డానికి ఈ కౌంటర్ ను ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రజాపాలన దరకాస్తులు చేయదలచిన వారు ఇక్కడ దరకాస్తులను అందజేయ వచ్చునని ఆయన తెలిపారు.

# ఓయూ పోలీస్‌స్టేషన్‌లో పిఈటి అభ్యర్థుల దీక్షకు పీడీఎస్‌యు రాష్ట్ర ప్రతినిధి బృందం సంఘీభావం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డీఎస్సీ నోటిఫికేషన్ లో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజి ఎదుట అభ్యర్థులు చేస్తున్న ఆమరణ దీక్షను భగ్నం చేసి పోలీసు స్టేషన్ కి తరలించగా స్టేషన్ లో అరెస్టు అయిన వారిని కలిసి వారి దీక్షకు పీడీఎస్‌యు రాష్ట్ర బృందం మద్దతు తెలిపింది. వారికి మద్దతు తెలిపిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్. వి. శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారపు రాజేశ్వర్, గడ్డం శ్యామ్, రాష్ట్ర నాయకులు రాజేష్, కాంచనపల్లి శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

మార్చ్(3)పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయు నీలు కే. గురువా బయో సైన్స్ జిల్లా పరిషత్ పోచంపాడు పాఠశాల ఎస్ ఏ. ప్రియ వాణి ఎస్‌జిటి అమ్రై కాలనీ పోచం పాడు ఎంపిక చేసి జిల్లా పి ఆర్ టి యు టీఎస్ నిజాంబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ ప్రొద్దుటూరు మోహన్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిల్లా మహిళా బాధ్యులు ఆషారాణి రాధా ఆర్మూర్ డివిజన్ ఇన్చార్జ్ తుమ్మల లక్ష్మణ్ పటేల్ బోధన్ డివిజన్ ఇంచార్జ్ శంకర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడూరి లక్ష్మణ్ పెద్ద సంఖ్యలో జిల్లా ఉపాద్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెండోరా మండలశాఖ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ కొండ్రా నవీన్ లు ప్రకటనలో తెలియజేశారు.



# మహిళా ఉద్యోగుల వేధింపులను నివారించాలని పోస్టర్ల ఆవిష్కరణ

**పోస్టర్లను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళా ఉద్యోగులు పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురవుతున్నారని, వీటిని నివారించేందుకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన పోస్టర్లను అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలు సుజాత పాండు, ఇన్నర్ వీల్ క్లబ్ 315 వైస్ చైర్పర్సన్ ప్రేమ లత ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పనిచేసే ప్రదేశంలో మహిళల పట్ల పురుషులు అనుచితంగా వ్యవహరించడమే కాకుండా శారీరకంగా లోపరుచుకునే ప్రయత్నాలు చేయడం, లైంగిక కోరికలు తీర్చమని ఒత్తిడి చేయడం, లైంగిక పరమైన అర్థాలు వచ్చే విధంగా మాట్లాడటం, అశ్లీలమైన చిత్రాలను చూపించడం వంటి సందర్భాలు పలుచోట్ల సంభవించడంతో దీనిని నిషేధించే పరిష్కార మార్గాలలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. 2013 చట్టం ప్రకారం నిరోధక, నిషేధ, పరిష్కార మార్గాలను చేపడుతూ బాధిత మహిళలు ఇచ్చిన ఫిర్యాదును ఈ కమిటీ విచారించిన అనంతరం నేరం రుజువైన పరిస్థితిలో సర్వీస్ రూల్ ప్రకారం చర్యలు ఉంటాయని వారు ఈ పోస్టర్ ద్వారా సందేశాన్ని వెలువరిస్తున్నారు. దీనికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలోని గ్రామ పంచాయతీలలో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసుకొని వారి పేర్లు, సెల్ ఫోన్ నెంబర్లు, ఫోటోలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయాలనుకున్నవారు బోర్డుపై ఉన్న కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విన్నర్ వీల్ క్లబ్ 315 వైస్ చైర్మన్ ప్రేమలత, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలు సుజాత పాండు, డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ పెర్సన్ నీరజ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేషనల్ లెవెల్ ఫిజికల్ సైన్స్ టీచర్ ట్రైనింగ్ క్యాంప్‌లో జిల్లా ఉపాధ్యాయులు


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం



గుజరాత్‌లోని ఐఐటీ - గాంధీనగర్‌లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి నెల 3 వరకు జరిగిన సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ నేషనల్ లెవల్ ఫిజికల్ సైన్స్ టీచర్ ట్రైనింగ్ క్యాంపునకు నిజామాబాద్ జిల్లా దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్ సి. హెచ్. ముద్దుకృష్ణ, జెడ్ పి హెచ్ ఎస్ గుండారం ఫిజికల్ సైన్స్ టీచర్ శ్రీపాద్, జెడ్ పి హెచ్ ఎస్ ఏర్గట్ల ఫిజికల్ సైన్స్ టీచర్ జి. రాజశేఖర్ ఎంపికయ్యారు. సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ (సిసిఎల్), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గాంధీ నగర్, గుజరాత్ రాష్ట్రంతో తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు అభ్యాస అనుభవాన్ని పెంపొందించ డానికి 100 మంది ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులను మాస్టర్ ట్రైనర్‌లుగా గుర్తించిన సామర్థ్య నిర్మాణ వర్క్‌షాప్‌లతో అవగాహన కల్పిస్తారు. ఈ వర్క్‌షాప్‌ల ప్రాథమిక లక్ష్యం మాస్టర్ ట్రైనర్ల సామర్థ్యాలను పెంపొందించడమేనని, వారి సంబంధిత జిల్లాల్లో అప్లికేషన్ - ఓరియెంటెడ్, కాంటెక్స్ట్- డ్రైవెన్ లెర్నింగ్‌ను సులభతరం చేయడానికి వీలు కల్పించడం జరుగుతుంది. జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి 100 మంది ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ సిఇ ఆర్ టి డైరెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగినట్లు డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు.

# పల్స్ పోలియో కేంద్రం ప్రారంభించిన ఎంపీటీసీ

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



దూదిగాం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కేంద్రం ఎంపీటీసీ లక్ష్మి లాంచనీయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సెక్రటరీ శ్రీనివాస్, భూమారెడ్డి వైద్య ఆరోగ్య సిబ్బంది సిహెచ్ఓ అనూష, ఆశ వర్కర్లు అరుణ , రజిత , నాజియా, అంగన్వాడి సిబ్బంది లక్ష్మి రోజ ప్రేమా అరుణ సామాజిక సేవా కార్యకర్త కమటం జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-03-24)R_times of varha main (13-2).qxd 3/4/2024 6:34 AM Page 6



## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా బృందం ఖరారు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు నిజామాబాద్ జిల్లా స్థాయి ఎంపికల ప్రక్రియ పూర్తయింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డులో ఈ ఎంపికలు నిర్వహించారు. వివిధ వయోపరిమితులలో బాల బాలికలకు, మహిళా పురుషులకు వేరువేరుగా నిర్వహించిన ఈ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా సైక్లిస్ట్ బృందం ఈనెల 9, 10 తేదీలలో మెదక్ జిల్లాలోని రామాయణపేటలో జరిగే 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి మౌంటెన్ బైక్ సైకిల్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్ రావు ఎంపికైన వారి జాబితాను ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు రాకేష్ కుమార్, నరేష్ కుమార్, వినోద్, రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపికైన వారు వివరాలు

మహిళల విభాగంలో శిల్ప చౌహన్, పురుషుల విభాగంలో అన్మోల్, రోహిత్, పదహారేళ్ల లోపు బాలికల విభాగంలో మేఘన, 18 ఏళ్లలోపు బాలుర విభాగంలో గంగాధర్, మనీష్, 14 వేల లోపు విభాగంలో నిహాల్, శివ చరణ్, శబరీష్ ఉన్నారు.

## నగరంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### పోలియో నిర్మూలనకు తల్లి దండ్రులు అందరూ సహకరించాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని దుబ్బ 16వ డివిజన్ లోని దవాఖానలో మార్చి 3 - 5 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ఆధ్వర్యంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గతంలో ప్రపంచం వ్యాప్తంగా పోలియో అంటే పెద్ద వ్యాధిగా భావించి ప్రజలందరు భయపడేవారు అని అన్నారు. మార్చ్ 3, 4, 5 తేదీలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, కావున 0-5 సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో నిర్మూలన ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొని పోలియో రహిత భారత్ నిర్మాణానికి ప్రజలందరు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం. సుదర్శనం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, స్థానిక కార్పొరేటర్, ప్రవళిక, మమతా ప్రభాకర్, మండల అధ్యక్షులు గద్దం రాజు, బీజేపీ నాయకులు రంజిత్, దీపక్, నాయకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం

### పాల్గొననున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందినీ విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్ పైన నూతనంగా ఏర్పాటు చేయబడిన ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి పాల్గొన నున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి కార్యవర్గ సభ్యులు తెలిపారు. కావున మండల, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## నేడు భవ్య , వైష్ణవి ఆత్మహత్యలపై ఇందిరాపార్కు వద్ద మహాధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఇటీవల భువనగిరి సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో మైనర్ బాలికలు భవ్య, వైష్ణవి ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని ప్రజాసంఘాలు పోరు బాట పట్టాయి. అందులో భాగంగా సోమవారం ఇందిరాపార్కు వేదిక మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భవ్య, వైష్ణవి న్యాయ పోరాట కమిటీ నాయకులు ఇడబోయిన వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికలు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తమను ఆందోళనకు గురిచేసిందని, ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు, మహిళ సంఘాలు ఆ ప్రదేశాన్ని సందర్శిస్తే పలు ఆసక్తికరణ విషయాలు బయటపడ్డాయన్నారు.

# 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో నిజామాబాద్ డిఎల్ఎస్ఏకు చోటు

### లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో స్వీయ ఆత్మరక్షణపై శిక్షణ


### ఏకకాలంలో పాల్గొన్న 11 వేల మంది విద్యార్థినులు, యువతులు






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర, నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వీయ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినులతో పాటు వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగినులు వేలాదిగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం రికార్డు సృష్టించింది. ఏక కాలంలో 11 వేల మంది వరకు శిక్షణలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా ' ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్' లో చోటు దక్కించుకున్నారు. విజయవంతంగా కొనసాగిన ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు, శిక్షణ తరగతులు ముగిసిన మీదట అవార్డును ప్రకటిస్తూ జిల్లా జడ్జి సునీతా కుంచాలకు మెడల్ బహూకరించారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డు నమోదు కావడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ శాఖల తోడ్పాటుతో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వీయ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కేజీబీవీ, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలకు చెందిన హైస్కూల్ బాలికలు, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినులతో పాటు న్యాయ, అటవీ, వైద్యారోగ్య, పోలీస్ తదితర శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగినులు సైతం పాల్గొన్నారు. దీంతో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వేలాదిమందితో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, జిల్లా జడ్జి సునీతా కుంచాల, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు హాజరయ్యారు. ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు జరిగిన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగింది. తైక్వాండో కోచ్ మనోజ్ పర్యవేక్షణలో విద్యార్థినులు, యువతులు ఎంతో అలవోకగా స్వీయ రక్షణ టెక్నిక్ లను ప్రదర్శిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల విద్యార్థినులు, ఉద్యోగినులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటే ఏదైనా సాధించగలం

### రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎస్. గోవర్ధన్ రెడ్డి

### జిల్లా జడ్జ్ సునీత కుంచాలను, పాల్గొన్న విద్యార్థినులు మహిళా ఉద్యోగులను ప్రశంసలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి






శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటే ఏదైనా సాధించగలం అనే వాస్తవ సత్యాన్ని నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మహిళలు, యువతులు రుజువు చేశారని హైకోర్టు జడ్జ్, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రెటరీ ఎస్. గోవర్ధన్ రెడ్డి అన్నారు. 11 వేల మందితో ఆత్మ రక్షణ కోసం శిక్షణ, అవగాహన కార్యక్రమం పూర్తిస్థాయిలో ఫలించేందుకు నిర్వహించిన జిల్లా జడ్జి సునీత కుంచాల ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., నేటి సామాజిక పరిస్థితుల్లో బాలికలు, మహిళలందరూ స్వీయ రక్షణ పద్ధతులను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉద్బోధించారు. శారీరకంగా, మానస కంగా ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోగలుగుతారని సూచించారు. ఇండియా లెవెల్ లోనే కాకుండా ఆసియా స్థాయిలో రికార్డు నెలకొల్పేలా బాలికలు, మహిళలు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అందరి కృషి, అంకితభావంతోనే ఈ రికార్డ్ నమోదయ్యిందని హర్షం వెలిబుచ్చారు. శిక్షణలో ఉత్సాహవంతంగా పాల్గొన్న బాలికలందరు మునుముందు కూడా స్వీయ రక్షణను కొనసాగించే దిశగా కృషి చేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### ఇక్కడ నేర్చుకున్న ప్రతి ఒక్కరు మరో పది మందికి నేర్పించాలి... పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ., స్వీయ రక్షణ పద్దతులను నేర్చుకున్న వారు ఒక్కొక్కరు కనీసం మరో పది మందికి వాటిని నేర్పాలని, తద్వారా లక్ష మందికి పైగా స్వీయ రక్షణ శిక్షణ పొందినట్లు అవుతుందన్నారు. శిక్షణను నిలిపివేయకుండా మునుముందు కూడా కొనసాగి ంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల విద్యార్థి నులు, ఉద్యోగినులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాక్లూర్ మండల కేంద్రంలో 96% పల్స్ పోలియో పూర్తి..

### 39 పల్స్ పోలియో కేంద్రాలు. 1 మొబైల్ టీమ్.

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్





మాక్లూర్ మండలపరిది గ్రామాలలలో 39 పల్స్ పోలియో కేంద్రాలు, ఒక మొబైల్ టైమ్ ఏర్పాటు చేయగా 96% పోల్స్ పోలియో పూర్తయిందని మాక్లూర్ కేంద్ర ప్రధామిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ తెలిపారు. మొబైల్ టైమ్ ద్వారా హై రిస్క్ ఏరియాలైన ఇటుకబట్టీలు, కంస్ట్రక్షన్ ఏరియాలతో పాటు మండలపరిది గ్రామాలలో,పోలియో చుక్కలు, 5 సంవత్సరాలలోపు పిల్లలకు 96 శాతం వేయడము జరిగిందని వైద్యాధికారి వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని డబ్ల్యూ హెచ్ ఒ కన్సల్టెన్స్ ప్రదీప్, రాష్ట్ర అబ్సవర్ శ్రీకాంత్ పర్యవేక్షించారని ఆయన తెలిపారు. కార్యక్రమములో వారితోపాటు వైద్యాధికారి వెంకటేష్,సి హెచ్ ఒ ఆనంద్ మరియు వైద్యసిబ్బంది, అనగన్వాడి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే మాదాపూర్, కల్లడి గ్రామాలలో ఎం డి ఒ శ్రీమతి క్రాంతి ఈ కార్యక్రమంలో పాల్గొని వియవంతం చేశారు.

## ఒక్కొటిగా అమలు నేడు గృహాజ్యోతి జీరోబిల్లు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో నాలుగు హామీ ఒకటైన గృహజ్యోతి అమలు చేయడంతో, నిరుపేదలకు అండగా ఉండాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గృహ జ్యోతి పథకంలో జీరో కరెంట్ బిల్లు రావడంతో బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ మండల అధ్యక్షులు రవి ప్రకాష్, అలాగే మాక్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ మాక్లూర్ కేంద్రములో కాంగ్రెస్ నాయకులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారితో ఇంటింటికి వెళ్లి జీరో కరెంట్ బిల్లు గురించి వివరించారు. కాంగ్రెస్ఈ పార్టీ ఇచ్చిన హామీలలో ఒక్కటిగా అమలు చేస్తుందని ఆరు గ్యారంటీలు అన్ని తప్పక అమలు చేస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలోఏ డి అశోక్ఏ ఓ నందిపేట్, మాక్లూర్ ఏఈ గోపి, లైన్మెన్ భూషణ్, అలాగే కాంగ్రెస్ నాయకులు మర్ల కిషన్, యువనాయకులు సురినిడ అనిల్, ఆరిఫ్, సీయర్ నాయకులు హలీమ్ మీడియా ఇంచార్జ్ జైల్ సింగ్, బేగరి రాజు,సామీ శ్రీకాంత్ శ్రీధర్ అన్ను, గంగాధర్, కావు కనకయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 04-03-2024


# భువనగిరి పార్లమెంట్‌కు త్రిముఖ పోటీ...

- బీసీ అస్త్రం ప్రయోగించిన భారతీయ జనతా పార్టీ
- అగ్రవర్ణాల అభ్యర్థి పేరును పరిశీలిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం
- గట్టి అభ్యర్థి కోసం అన్వేషిస్తున్న బీఆర్ఎస్
- ఎన్నికల ఖర్చు చూసి జంకుతున్న అభ్యర్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి


బూర నర్సయ్య గౌడ్




చామల కిరణ్ కుమార్ రెడ్డి

మరో మూడు నెలల్లో జరగబోవున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ప్రతి జాతీయ రాజకీయ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికలు ప్రతిష్టాత్మ కంగా మారాయి. ప్రతి రాజకీయ పార్టీ ఆలోచించి నిర్ణయాలు తీసుకోబోనున్నది. ప్రధాన రాజకీయ పార్టీలు గత కొన్ని నెలలు గా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కొక్క అభ్యర్థి చేసిన ఖర్చులు చూసి పార్లమెంట్ బరిలో దిగేందుకు జంకుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఇబ్రహీంపట్నం, మునుగోడు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, జనగా మ నియోజకవర్గాలు కలిగి ఉన్నాయి. జనగాం నియోజకవర్గ మినహా అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్క అభ్యర్థి కోట్లాది రూపాయల మేర ఖర్చు చేసినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సెగ్మెంట్లలలో సుమారు 16 నుండి 17 లక్షల ఓటర్లు ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చోటు చేసుకున్న ఎన్నికల ఖర్చులను పోల్చుకుంటే ఈసారి బరిలో దిగాల్సి ఉన్న అభ్యర్థులు ప్రతి నియోజకవర్గానికి సుమారు 30 కోట్లు వేసుకున్న 210 కోట్ల మేర ఖర్చు చేయాల్సింటున్నది. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల బరిలో దింపేందుకు పారిశ్రామికవేత్తలను, బలమైన సామాజిక నేపథ్యం కలిగిఉన్న అభ్యర్థుల పేర్లను నిశితంగా పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. బూర నర్సయ్య గౌడ్ ను భువనగిరి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన బిజెపి పార్టీ జనతా పార్టీ అన్ని రాజకీయాల పక్షాల కన్నా ముందు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్ పేరును ప్రకటించింది. బీసీ అస్త్రాన్ని ప్రకటించే కాంగ్రెస్‌తో పాటు బీఆ ర్ఎస్ పార్టీలకు సవాల్ విసిరింది. బూర నర్సయ్య గౌడ్ ప్రముఖ సామాజికవేత్త జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జనరల్ సర్జన్. ఆయన 2 మార్చ్ 1959 లో జన్మించారు. సూర్యాపేటలోనే ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న అనంతరం 1976-1983 లో ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యారు. అనంతరం ఎమ్ఎస్ జనరల్ సర్జన్ పూర్తిచేసే లాప్రోస్కోపిక్ సర్జన్ గా 32వేల ఆపరేషన్లు చేసి జాతీయస్థాయిలో ఉత్తమ డాక్టర్ అవార్డు పొందారు. అసిస్టెంట్ సర్జన్‌గా మెడికల్ ఆఫీసర్‌గా జిల్లా ఇంచార్జ్ లేప్రోస్కో పిక్ సర్జన్‌గా వివిధ ప్రాంతాల్లో సేవలందించారు. హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లేప్రోస్కోపిక్ సర్జరీలో చేరి పలు అవార్డులు పొందడమేగాక పేరు సంపాదిం చారు. 2009 లో తన పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు.

అనంతరం 15 అక్టోబర్ 2022లో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు. భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లలోని ప్రతి నియోజకవర్గంలో గౌడ్ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు గణనీయంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జాతీయ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని భువనగిరి నియోజకవర్గం నుండి బరిలో దింపేందుకు రాష్ట్రానికి చెందిన అగ్ర నాయకులందరూ ముమ్మరంగా ప్రయత్నాలు జరుపుతు న్నారు. ఒకవేళ రాహుల్ గాంధీ భువనగిరి నుండి బరిలో దిగేందుకు విముఖత చూపినట్ల యితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శాలిగౌరారం గ్రామానికి చెం దిన, టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి పేరుతో పాటు మరొక ప్యారా చూట్ బలమైన ఆర్థిక వేత్తను బరిలో దింపే ఆస్కారం ఉందని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రం తమ అభ్యర్థిని దింపేందుకు ఆచితూచి నిర్ణయాలు తీసుకోబోను న్నదని, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు దీటుగా పారిశ్రామిక వేత్తను బరిలో దింపనున్నదని పలువురు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలు అల్బమ్ కలిగి ఉ న్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ను అధిష్టానం ఆదేశిస్తే బరిలో ఉంటానని ఆశాభావం వ్యక్తపరిచారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్





పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన కోడూరు శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటా మని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయగౌడ్, వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, పెద్ద మల్లారెడ్డి సొసైటీ చైర్మన్ బాల గోనిరాజా గౌడ్, రైతు సమన్వయ అధ్యక్షులు మందలింగం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజలింగం, సతీష్ రెడ్డి,సత్తూరి రాకేష్,రాచకొండ నర్సింలు, ఏరువా ధనరాజ్, బండి రవి,వడ్ల శ్రీనివాస్, బండి వెంకటస్వామి, వడ్ల బ్రహ్మచారి, గోల్కొండ బాల్ లింగం తదితరులు ఉన్నారు

## పేదింటి బిడ్డకు మూడు ఉద్యోగాలు వరించిన సంధ్యా కిరణం

**ఘనంగా సన్మానించిన మాల మహానాడు**

**ఇండియా ఆఫ్ జాతీయ కార్యదర్శి రెంటాల కర్ణకుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల గ్రామ వాస్తవ్యులు బోడ చంద్రయ్య - ధనమ్మల కూతురు పేద కుటుంబంలో జన్మించిన కుసుమం సంధ్య కిరణం చిన్న నాటి నుండి కష్ట పడి 1 టూ 10 వ తరగతి అమ్మమ్మ ఊరు నాగారం మండలం పణిగిరిలో గ్రామంలో చదివి ఎస్ఎస్సి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయింది. అనంతరం ఇంటర్ మఠంపల్లి గురుకుల కాలేజీ ఎంపీసీ ఫస్ట్ క్లాస్‌లో టిటిసి నల్గొండ డైట్‌లో ట్రేనింగ్ పూర్తి చేసుకొని ఉస్మానియా యూని వర్సిటీలో ఎంఎస్‌సి బీఈడీ చదివించినది. పిజీటీ జెల్ టీజీటీ ఈ మూడు ఉద్యోగాలు రావడం వెనకాల మా అమ్మ కష్టం ఉన్నది. అమ్మకు కృతజ్ఞతలు ఏమిచ్చినా నీ రుణం తీర్చుకోలేను. మాల మహా నాడు ఇండియా ఆప్ జాతీయ కార్యదర్శి రెంటాల కరుణ కుమార్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడ ధనమ్మ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా ఓరుగంటి సుభాష్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఆదివారం నాడు అధ్యక్షుడిగా ఓరిగంటి సుభాష్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెండెం శశిధర్, వెలుగు సైదులు, గౌరవ అధ్యక్షులుగా గుండగాని జమున, ప్రధాన కార్యదర్శి వంగాల వెంకన్న, గౌరవ సలహాదారుగా పల్ల సత్యనారాయణ, పోతరాజు వెంకన్న, కోశాధికారిగా ఎనగందుల అశోక్, సహాయ కార్యదర్శిగా జలగం అంజి, అక్కెనపల్లి రాములు, కార్యవర్గ సభ్యులు అబ్బగాని వేణు, రెంటాల కర్ణ కుమార్, బండి కిరణ్, ముత్యాల బాలకృష్ణ, చాపల సందీప్, భూమిరెడ్డి నాగార్జున్ రెడ్డి, నా ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞత తెలియజేశారు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గానుగుబండలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఎన్నిక ఏకగ్రీవం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి


తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో ఆదివారం నాడు కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా మట్టపల్లి కళమ్మ ను ఏకగ్రీవంగా ఉపాధ్యక్షురాలుగా మాతంగి ముత్తమ్మ ప్రధాన కార్యదర్శి బొల్లోజు జానకమ్మ బూత్ సభ్యులుగా (238) బొబ్బలి వెంకటమ్మ, బాలగాని శకుంతల (239) గుండాల ఉమ, పోలేపాక ఎల్లమ్మ లను ఎన్నుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు పిలుపుమేరకు ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రుద్ర రామచంద్రు తుంగతుర్తి మండలం మహిళా అధ్యక్షురాలు పులి సత్తమ్మ గ్రామ శాఖ అధ్యక్షుడు బోర జలంధర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలు మట్టపల్లి కలమ్మ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలికి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పంజల వెంకన్న సీనియర్ నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులకు నా కృతజ్ఞతలు అని తెలిపారు. ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన కోరిక మేరకు మా గ్రామ కమిటీ సూచనలు మేరకు మా గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుంటానని నేను ఎంతవరకు పోరాడడానికైనా సిద్ధమని చెప్పారు.



## సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రములో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో వరలక్ష్మి రాజేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి


ఈకార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు అక్బర్ అలీ, రాసమల్లయాదయ్య, చిలువేరునర్సింహ్మ, చెక్కనర్సింహ్మ.మైలారంరాములు, అందెనరేష్ యాదవ్ బైకనినరేందర్, చిలువేరుజున్ను, అబ్బగోనివంశి, మినుగుగోపాల్, బోయినినర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ అఫ్ వార్త యాదాద్రి



## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో భాగంగా ఇటీవల గృహజ్యోతి (200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంటు) పథకాన్ని మండల పరిధిలోని పర్సాయిపల్లి గ్రామంలో మాజీ జెడ్పిటిసి కొరపిడత అవిలయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దండ వీరారెడ్డి, విద్యుత్ అధికారి సతీష్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ యాకుబ్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొరపిడత పద్మ అవిలయ్య యాదవ్,గ్రామ పాల సొసైటీ చైర్మన్ బొడ్డు చెన్నయ్య,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుప్పాల శ్రీకాంత్,బిక్కినేటి సైదులు,పూజారి అంజయ్య,పోలిశెట్టి లింగయ్య బొడ్డు రమేష్,కొరపిడత నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**-ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్**



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

పల్స్ పోలియో వారోత్సవాల్లో భాగంగా 0నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లల వరకు పోలియో చుక్కలను వేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎంపీపీ రేణుక లక్ష్మీ నర్స య్య యాదవ్ అన్నారు. ఆదివారం పోలియో దినోత్సవ పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పోలియో దినోత్సవాన్ని నిర్వహించారు.కుంచమర్తి గ్రామంలో ఎంపీపీ పాల్గొని గ్రామంలో పోలియో చుక్కలను వేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్,ఏఎన్ఎం నాగరాణి,ఆశ వర్కర్ విజయ్,అంగన్వాడి టీచర్ షాహీద్ బేగం,మన్నె సుభద్ర, గుండగాని సైదులు, వెంకటరెడ్డి,పెసర సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్నాపల్లి లో వ్యక్తి ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ఆదివారం ఇదే గ్రామానికి చెందిన శీలం రాజు వయస్సు (25)అనే వ్యక్తి చెట్టుకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలకు వెలితే... ఆదివారం సాయంత్రం 5:30 కి పొలం దగ్గర చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య శీలం ప్రవళిక పిర్యాదు మేరకు ఎడపల్లి పోలీస్ లు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రాజు మృతిపై దర్యాప్తు జరుపుతున్నారు.

## గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**6 గ్యారంటీల విస్తృత ప్రచారం**

**కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒకరు కష్టపడి పనిచేయాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీ కృష్ణ గార్డెన్స్ లో ఆదివారం పట్టణ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ బూతు స్థాయి కార్యకర్తల సమావేశానికి అయిన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని పట్టణంలో గడపగడపకు తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ తప్పక అమలు చేస్తుందని, ఇప్పటికే పలు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. గ్యారంటీల అమలును ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోయి, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే లక్ష్యంగా పనిచేస్తూ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
04-03-2024


## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

**మందమర్రి సిఐ శశిధర్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్ సిబ్బందితో సమానమని మందమర్రి సిఐ కే శశిధర్ తెలిపారు. పట్టణంలోని మేకల మండిలో రాజన్నల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరు సీసీ కెమెరాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు, కాలనీల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి, గ్రామాల్లో విధిగా,స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గతంలో దొంగతనాల పరిశోధన కొంత ఇబ్బందికరంగా ఉండేదని,ప్రస్తుతం సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో చోరీలు తగ్గుముఖం పడ్డాయన్నారు. సీసీ ఫుటేజీల ద్వారా దోషులను గుర్తించి, గంటల వ్యవధిలోనే పట్టుకోగలుగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్,సహకర సంఘం సభ్యులు జక్కుల శంకర్, మొగిలి కనకయ్య, జక్కుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 11 నుంచి ఇందిరమ్మ ఇళ్లు..

మొదటి పేజీ తరువాయి)..

చాటు కొడుకు. ఆయనతో నాకు, సీఎం రేవంత్‌కు పోటీ ఏంటి'అని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి నల్లగొండ నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా.. కేటీఆర్‌పై పోటీ చేస్తున్నారా? అని మీడియా అడగ్గా పైవిధంగా స్పందించారు. 'కేటీఆర్.. కేసీఆర్ సీఎం అయి, టికెట్ ఇస్తే అమెరికా నుంచి వచ్చి ఎమ్మెల్యే అయిండు. మా లెక్క కష్టపడి రాలేదు'అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జెడ్పీటీసీగా ఇండిపెండెంట్‌గా గెలిచి అక్కడ నుంచి ఎమ్మెల్యే, ఎంఎల్‌సీగా, ఎంపీగా అయి, ముఖ్యమంత్రి వరకు ఎదిగారన్నారు. తాను కూడా ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌లో కొట్లాడి ఎమ్మెల్యే అయ్యానని, తమది వ్యవసాయ కుటుంబమని.. కేటీఆర్ తండ్రి వ్యవసాయం చేయడం లేదని స్పష్టం చేశారు. అలాంటి బచ్చాతో మాకు పోటీయా? అంటూ మంత్రి ఎద్దేవా చేశారు. పార్లమెంట్ టికెట్ల విషయాన్ని అధిష్టానం చూసుకుంటుందని, నల్లగొండ, భువనగిరిలో తమ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులే మోదీ కంటే అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని

## పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి మధ్యే పోటీ

మొదటి పేజీ తరువాయి)..

అన్నారు. రైతులు రోడ్లెక్కే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బిఆర్ఎస్‌తోనే మేలు జరుగుతుందనే చర్చ రాష్ట్ర ప్రజల్లో మొదలైందని వివరించారు. శాసనసభ ఎన్నికల ఫలితాలు పట్టించుకోవద్దని నేతలకు దిశానిర్దేశం చేశారు. నేతలంతా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలు,బస్సు యాత్రలు నిర్వహించాలని కెసిఆర్ తెలిపారు.

**సమస్య వస్తే ప్రభుత్వాలు వెంటనే పూనుకుని పరిష్కరించాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నీళ్లు, విద్యుత్ ఇవ్వట్లేదని కెసిఆర్ ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ విషయంలో గతంలో బిఆర్ఎస్ ప్రభ్వుతా న్ని కాంగ్రెస్ విమర్శించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ కింద ఉచితంగా చేస్తామని మాట ఇచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని అన్నారు. ప్రాజెక్టుల్లో సమస్యలు రావడం సహజం అని, మధ్యమానేరులో సమస్యలు వస్తే వెంటనే మరమ్మత్తులు చేశామని గుర్తు చేశారు. సమస్య వస్తే ప్రభుత్వాలు వెంటనే పూనుకుని పరిష్కరించాలని చెప్పారు. ఒక పన్ను పాడైతే చికిత్స చేసుకుంటాం తప్ప మొత్తం పళ్లు పీకేసుకోలేం కదా..? అని కెసిఆర్ అన్నారు.

## ఇండియా కూటమి ఎన్నికల శంఖారావం

మొదటి పేజీ తరువాయి)..




ంద్రంలో అధికారంలో నుంచి ప్రధాని నరేంద్ర మోడీని దించేందుకు మీరు వోటు వేస్తున్నప్పుడు మీకు నైతిక స్థైర్యం ఇచ్చేందుకు నేను అక్కడే ఉంటా' అని లాలూ జనసమూహాన్ని ఉద్దేశించి అన్నారు. 2017లో నితీశ్ ఫిరాయింపును లాలూ గుర్తు చేస్తూ, 'అప్పట్లో నేను నితీశ్‌ను ఏమాత్రం నిందించలేదు. ఆయనను 'పల్టూరామ్' (ఫిరాయింపుదారు) అని మాత్రమే అన్నారు. ఆయన సొంత చర్యల కారణంగా ఆ పేరు ఆయన వ్యక్తిత్వానికి సరిపోతుంది. సోషల్ మీడియాలో ఆయనపై హాస్య వీడియోలను చూడగలను. అవి ఆయనను సిగ్గు పడేలా ఎందుకు చేయడం లేదని ఆశ్చర్యపోతుంటా' అని చెప్పారు. లాలూ తన సంతానంపై ప్రశంసల వర్షం కురిపిస్తూ, రాజకీయాలలో 'పరివార్‌వాద్ (ఆనువంశిక పాలన)'ను విమర్శించినందుకు ప్రధానిని దుయ్యబట్టారు. 'నరేంద్ర మోడీకి సొంతంగా ఒక కుటుం బం లేకపోతే ఏమి చేయగలం? ఆయన రామ్ మందిరం గురించి అదే పనిగా మాట్లాడుతుంటారు. ఆయన కనీ సం అసలైన హిందువు కాదు. హిందు సంప్రదాయంలో తన తల్లిదండ్రుల మరణం సమయంలో కొడుకు పూర్తిగా క్షవరం చేయించుకోవాలి. మోడీ తన తల్లి మరణించినప్పుడు అలా చేయలేదు' అని లాలూ విమర్శించారు. ర్యాలీలో తేజస్వి యాదవ్, లెఫ్ట్ నేతలు సీతారామ్ ఏచూరి, డి రాజా, దీపంకర్ భట్టాచార్య కూడా మాట్లాడారు. ర్యాలీకి భారీ స్థాయిలో జనం హాజరయ్యారు.

# ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ విద్యను అభ్యసించాలి

**క్రీడలను ప్రోత్సహించిన కాకా**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆత్మరక్షణ విద్యను అభ్యసించాలని, ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని సిఐఎస్ఎఫ్ బ్యారక్ లో మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) స్మారక 7వ సౌత్ ఇండియా లెవెల్ కరాటే పోటీల ప్రారంభానికి అయిన ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో విద్యాతో పాటు క్రీడలు ఎంత అవసరమని తెలిపారు. ఈ పోటీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





చిన్న పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా 0-5సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో ప్రపంచవ్యాప్తంగా పోలియో అంటు వ్యాధిగా భావించి, ప్రజలందరూ భయపడే వారిని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పల్స్ పోలియో వ్యాక్సిన్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శాంతినగర్ ఏరియాలో గృహా జ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ లబ్దిదారులకు జీరో విద్యుత్ బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జల రాజకీయం తగదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కుంగిపోయిన బ్యారేజిల్లో నీటిని నింపాలని డిమాండ్ చేస్తూ నీటిరాజకీయాలు చే యటం తగదని రాష్ట్ర నీటిపారదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి బిఆర్ఎస్‌పార్టీ నేతలకు సూచించారు. 6వ తేదీన కాళేశ్వరం పరిశీలనకు ఢిల్లీనుంచి నిపుణుల కమిటీ రానుందని ,నిపుణుల కమిటీ రాకను స్వాగతిస్తున్నామని , కమిటీకి అన్ని రకాలుగా సహకరిస్తామని తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గతంలో కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజ్ ను నేషనల్ డ్యామ్‌సేఫ్టీ అథారిటీ పరిశీలించి నీటిని ఖాళీ చేయాలని సూచించిందని తెలిపారు. సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌లను పరిశీలించిన డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డ లో ఉన్న సమస్యలు ఇక్కడ కూడా ఉన్నాయని ఈ రెండు బ్యారేజ్‌లలో కూడా నీటిని ఖాళీ చేయాలని సూచించిందని. అథారిటీ సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం నీటిని ఖాళీ చేస్తుందన్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్ రాజకీయాలు చేస్తూ నీటిని నింపాలని డిమాండ్ చేయడం అత్యంత బాధ్యత రాహి త్యం అని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు నిర్మాణాన్ని పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని నియమించిందని తెలిపారు. బ్యారేజీలను పరిశీలించి, కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫారసు చేయాలని ఈ కమిటీకి సూచించిందన్నారు. నాలుగు నెలల్లోపు తమ రిపోర్టును అందజేయాలని కమిటీకి నిర్ణీత గడువును విధించిందన్నారు. బిఆర్ఎస్ నాయకులకు ఎలాంటి సాంకేతిక అవగాహన లేకున్నా మాట్లాడడం దురదృష్టకరం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. నాణ్యత, నిర్వహణ, నిర్మాణం, డిజైన్లు, అన్ని విషయాలల్లో గత ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. 94 వేల కోట్ల వ్యయం చేసిన ఈ ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజ్ గుండెకాయ లాంటిదన్న బిఆర్ఎస్ నాయకుల మాటలకు విలువ లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో గుండెకాయ లాంటి మెడిగడ్డ కుంగిపోతే ఆవేదన వ్యక్తం చేయాల్సిన బిఆర్ఎస్ నాయకులు ఒక్క పిల్లర్ కుంగిపోయిందని మాట్లాడ్డం అత్యం త దురదృష్టకరం అన్నారు. బిఆర్ఎస్ నాయకులు బాధ్యత రహితంగా రాజకీయ ప్ర యోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను, రైతాంగ ప్రయోజనాలను పణంగా పెట్టడం దురదృష్టకారం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్యామ్ సెఫిటీ అథారిటీ, నిపుణుల కమిటీ సూచనలను మాత్రమే పాటిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.



## రాష్ట్రంలో త్వరలో కల్లు బార్లు

**ఏర్పాటు దిశగా కార్యాచరణ**

**గీత వృత్తిని ఆధునికీకరించాల్సిన అవసరం ఉంది**

**గౌడసంఘం ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొన్నం**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో రానున్న రోజుల్లో 'కల్లు బార్లు' ఏర్పా టు చేసే దిశగా తమ ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గౌడ సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమా ర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళ నం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలానుగుణంగా కులవృత్తులు మారుతున్నాయని, అన్ని రకాల వ్యాపారాల తీరు మారుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో అనాదిగా వస్తున్న కల్లుగీత వృత్తి నేడు కనుమరుగు అవుతుందని ఈ వృత్తిని కాపాడాల్సి అవసరం ఉందన్నారు. గీత కార్మికుల వృత్తిని కూడా ఆధునికీకరించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. అందులో భాగంగా కల్తీ కల్లు లేకుండా గౌరవప్రదంగా విక్రయించే దిశగా ప్రభుత్వపరంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉందని, దీనివల్ల ఎంతోమందికి మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. సర్వాయి పాపన్న విగ్రహం ట్యాంక్‌బండపై ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు ఎంఎల్ఎలు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## జగన్ ఓటమి ఖాయం

**రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు**

**గత ఎన్నికల్లో వైఎస్సార్‌సిపికి వ్యూహకర్తగా పని చేసిన పికె**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఏపిలో జరగబోయే ఎన్నికలపై రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఓటమి ఖాయం అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన ఆయన ఆ పార్టీ విజయానికి దోహదపడ్డారు. ఈ నేపథ్యంలో ఏపి రాజకీయాలపై ప్రశాంత్ కిషోర్ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి..

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066